


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

బుధవారం 14 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 1




# శ్రీ అన్నపూర్ణ దేవిగా గా దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత








భానుపురి/ సూర్యాపేట ప్రతినిధి

దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మూడవ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో మంగవారం శ్రీ సంతోషిమాత అమ్మ వారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అన్న పూర్ణ దేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజ లు నిర్వహించారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణంతోపాటు చండీ హోమం, రుద్ర హోమం, బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి పారాయణం నిర్వహించారు. శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశ రావు,కోశాధికారి కొత్త మల్లికార్జున్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ కో కన్వీనర్ బోనగిరి విజయ్ కుమార్ , ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, సోమ శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య, సహాయ కార్యదర్శి దేవరశెట్టి సోమయ్య ,యామా వెంకటేశ్వర్లు, నూకా రవిశంకర్, ఉత్సవ నిర్వాహక సభ్యులు గోపారపు రాజు, తల్లాడ కృష్ణమూర్తి ,కక్కిరేణి పద్మ,బ్రాహ్మ0డ్లపల్లి నాగమణి, బో నగిరి నాగలక్ష్మి,తెడ్ల పల్లవి , నుకా భవాని రాణి,పొద్దుటూరి విజయలక్ష్మి, శోభారాణి, బొమ్మిడి పద్మ, మహంకాళి కవిత, యమ విజయలక్ష్మి,మంత్రాల పద్మ,సోమశేఖర్, మహంకాళి రమేష్, తెడ్ల వాసుదేవ్, తల్లాడ రమాదేవి, పులిజాల లక్ష్మి కళ, తెడ్ల ఊహ, సోమ అన్నపూర్ణ , మహంకాళి జ్యోతి, కంచర్ల లీల, బచ్చు నీరజ, అర్చకులు అశోక్ మిశ్రా,రాఘవాచార్యులు,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక

భానుపురి /సూర్యాపేట

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఆటపాటల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొ న్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపుతుందని తెలిపారు.మహిళలందరూ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పండుగలను కాపాడుకుంటూ, మన సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.ఎచ్.హన్మంతరెడ్డి,



మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా ఆర్‌పీలు పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

## టి ఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ



భానుపురి/సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యుటిఎఫ్) డివిజన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక సద్దలచెరువు ట్యాంక్బండ్ వద్ద బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ సోమయ్య జిల్లా ఉపాధ్యక్షులు అరుణ భారతి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే ఆకయలు మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అనే నినాదాలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## సకల మానవాళికి ఆకలి తీర్చే పరబ్రహ్మ స్వరూపం శ్రీ అన్నపూర్ణ దేవి

భానుపురి /సూర్యాపేట



సకల మానవాళికి ఆకలి తీర్చే పరబ్రహ్మ స్వరూపమైన అన్న ప్రసాదాన్ని వరముగా అందించే అన్నపూర్ణాదేవి అలంకారాన్ని దేవి శరభద్ర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడవరోజు ఆశీర్వ తదియ శుభదినాన దుర్గామాత దర్శనార్థం సిద్ధం చేయడం జరిగిందని శాంతినగర్ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఉప్పల గురునాథం వివరించారు. ఈరోజు పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీర్లపాటి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతులు పాల్గొనగా ఈ నిత్యాన్న దానేశ్వరి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించిన వారికి మేధాశక్తి కలుగు తుందని, ఈ తల్లిని ధ్యానిస్తే ధన, ధాన్య, ఐశ్వర్య సిద్ధి కలుగుతుందని కమిటీ సభ్యులు గుండా రమేష్, తల్లాడ వెంకటేశ్వర్లు, నూనె యుగంధర్, ఉప్పల దినేష్, జనార్ధన్, సంతోష్ లు తెలుపగా పూజ అనంతరం మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులతో దే విని స్తుతించారు.

## నేడు సూర్యాపేటలో విద్యుత్ అంతరాయం

**-ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేత**

భానుపురి /సూర్యాపేట

సూర్యాపేట పట్టణంలోని విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక. కొత్త విద్యుత్ తీగలు అమర్చే పనుల కారణంగా బుధవారం (14-10-2026) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది.ఈ అంతరాయం ఎఫ్‌సీఐ గోదాం, ఎఫ్‌సీఐ గోదాం ముందు ప్రాంతం, వస్త్రం తండా తదితర ప్రాంతాల్లో ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# బుల్లెట్ ట్రైన్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వాలి

భానుపురి /సూర్యాపేట



సూర్యాపేట లో 90 రోజులు గా బుల్లెట్ ట్రైన్ సాధన పై ఉద్యమాలు 61 రోజులు గా రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ పై స్పష్టత ఇవ్వడం లు జాప్యం తగదని బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం బుల్లెట్ ట్రైన్ సాధన నిరాహార దీక్షలో చివెంల మండల బీజేపీ నాయకులు పాల్గొనగా దీక్ష విరమణ కు హాజరై వారు మాట్లాడారు.జాతీయ రహదారి 65 గంట సూర్యపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ కేంద్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో కొందరు పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందన్న ఉద్దేశంతో జాతీయ రహదారి వెంట ఉన్న పట్టణాలు సూర్యాపేట జిల్లా ప్రజలు మొదటి అలైట్మెంట్ ప్రకారం కొనసాగించాలని చేస్తున్న ఉద్యమాలను పాలకులు ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి అన్నారు. సూర్యాపేటలో జరిగే బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమానికి బిజెపి సంపూర్ణ సహకారం ఇస్తున్నామని, బుల్లెట్ ట్రైన్ అఖిలపక్ష జేఏసీలో సభ్యులుగా ఉన్నామని, రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ బుల్లెట్ ట్రైన్ ఉద్యమంలో నేటి వరకు తన మద్దతు కానీ ఇటువైపు చూడడానికి చేయలేదు. అలాంటప్పుడు కాంగ్రెస్ వైఖరి పై ఉద్యమ నేతలతో పాటు ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంజూరైన బుల్లెట్ ట్రైన్ పక్కదారి పట్టించుటలో ఎవరి పాత్ర ఉందని ప్రజలందరికీ సంపూర్ణంగా అర్థమైంది. ఇంకా దోబూజులాటలు అవసరం లేదని పార్టీల వైఖరి తేల్చే వరకు ఉద్యమ కమిటీ ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బుల్లెట్ ట్రైన్ పై సూర్యాపేట మీదుగా వెళ్లేందుకు స్వస్థత ఇచ్చినట్లయితే కేంద్ర వద్ద మంత్రుల సహకారతో పోరాడైన అలైట్మెంట్ తీసుకొస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తెలుసుకోవాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని ఆ పార్టీ వైఖరిని స్పష్టత చేయకపోతే బుల్లెట్ ట్రైన్ ఉద్యమకారులు ఏ స్థాయిలో వైఖరిని తెలియజేసే విధంగా ఉద్యమిస్తారనేది ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. సూర్యాపేట ప్రజల బుల్లెట్ ట్రైన్ ఆకాంక్షలు నిర్లక్ష్యం చేసి రేపు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం అందజేసి దీక్షకురింపజేశారు. దీక్షలో బిజెపి నాయకులు కర్ణాటి కిషన్ సలిగంటి వీరేందర్, పోలగాని ధనుంజయ గౌడ్, బిజెపి చివేముల మండలం పార్టీ అధ్యక్షులు మాదారపు అనిల్ రావు ఆధ్వర్యంలో పేరాలాల్ లక్ష్మణరావు, జంపాల వెంకటేశ్వర్లు, దొంగరి అంజయ్య, రమావత్ మక్త నాయక్ వీరన్న నాయక్, బిట్టు నాగరాజు, వీరేందర్ గౌడ్, పగిళ్ల జానయ్య, బాలు నాయక్, భరత్, మంగ్య నాయక్, ఎస్ కే జానీ, లింగారెడ్డి, మల్సూర్, శివ, సాయి, ఆలు తదితరులు కూర్చున్నారు. ఈ దీక్ష సంఘీభావంగా మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, రమణాచారి, బూర వెంకటేశ్వర్లు, వెలుగు వనిత, జర్నలిస్టు భూపతి రాములు గిలకతుల కర్ణాకర్ గౌడ్, సట్టు నాగయ్య, తదితరులు సంఘీభావం తెలిపారు.